ఈ సారి ఎప్‌సెట్ మాక్ కౌన్సెలింగ్

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ) : బీటెక్ కన్వీనర్ కోటా సీట్ల భర్తీపై తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ సారి నుంచి ఎప్‌సెట్‌లో మాక్ కౌన్సెలింగ్ నిర్వహించాలని నిర్ణయించింది. జోసా తరహాలో ఎప్‌సెట్‌లో మాక్ కౌన్సెలింగ్ నిర్వహిస్తామని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఈ విధానంలో తొలుత మాక్ సీట్ అలాట్‌మెంట్ చేస్తారు. విద్యార్థులకు ఏ కాలేజీలో సీటు వచ్చిందో ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేస్తారు. ఆ తర్వాత ఏమైనా మార్పులు చేసుకునే అవకాశం ఇస్తారు. చివరగా ఫైనల్ సీట్ అలాట్‌మెంట్ చేస్తారు. జూలై మొదటి లేదా రెండో వారంలో ఎప్‌సెట్ వెబ్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల చేస్తామని బాలకిష్టారెడ్డి తెలిపారు.

'దోస్త్'లో 19వేల మంది సీట్ల రద్దు!

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ) : డిగ్రీ ఫస్టియర్‌లో ఈ సారి 19వేలకు పైగా విద్యార్థులు సీట్లను కోల్పోయారు. మొదటి విడతలో సీట్లు వచ్చినా ఈ 19వేల మంది ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేయకపోవడంతో సీట్లు కోల్పోయారు. దోస్త్ మొదటి విడతలో 60,428 మందికి సీట్లు కేటాయించారు. సీట్లు పొందిన వారంతా ఈ నెల 6లోగా ఆన్‌లైన్‌లో రిపోర్టు చేయాల్సి ఉండగా, కేవలం 41,285 మంది మాత్రమే ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్ట్ చేశారు. సెల్ఫ్‌రిపోర్ట్ చేయని వారంతా సీట్లు కోల్పోయారు. దోస్త్ రెండో విడతలో 34,276 మంది దరఖాస్తులు సమర్పించారు. మొదటి విడతతో కలిపి మొత్తంగా 46,886 మంది వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. ఈనెల 13న రెండో విడత సీట్లను కేటాయిస్తారు. సీట్లు పొందిన వారు 13 నుంచి 19 వరకు రిపోర్టింగ్ చేయాలి.

'గ్రూప్-3' వెరిఫికేషన్ జూలై 8కి వాయిదా

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ) : గ్రూప్-3 సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను టీజీపీఎస్సీ వాయిదావేసింది. ఈ నెల 18 నుంచి జరగాల్సిన సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను జూలై 8కి వాయిదావేసింది. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు వాయిదావేసినట్టు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ ప్రకనటలో తెలిపారు.

118 ఏపీపీ పోస్టుల భర్తీకి అనుమతులు

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ): ఖాళీగా ఉన్న 118 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్(ఏపీపీ) పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు.

ఫేక్ కాలేజీల్లో చేరకండి: బాలకిష్టారెడ్డి

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని కొన్ని ఫేక్ కాలేజీలతో విద్యార్థులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి సూచించారు. గుర్తింపులేని కాలేజీల్లో చేరి, అడ్మిషన్లు పొందితిప్పలు పడొద్దని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో వైస్ చైర్మన్లతో కలిసి నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. హైదరాబాద్‌లోని బైటెక్సల్ టెక్‌ఎడ్ ప్రైవేట్ లిమిటెడ్, లీప్‌స్టార్ట్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఇంటెల్లిపాట్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీతోపాటు మరో సంస్థపై తమకు ఫిర్యాదులందాయని, నోటీసులు జారీచేశామని తెలిపారు.

సర్కార్ కాలేజీల్లో లక్ష మందిని చేర్పించాలి: ఆదిత్య

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ) : సర్కారు జూనియర్ కాలేజీల్లో లక్ష మంది విద్యార్థులను చేర్పించాలని ఇంటర్ విద్య డైరెక్టర్ కృష్ణ ఆదిత్య అధికారులకు సూచించారు. ఈ విద్యాసంవత్సరంలో లక్ష మందిని చేర్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని కాలేజీల ప్రిన్సిపాళ్లు, లెక్చరర్లతో ఆన్‌లైన్‌లో సమీక్షించారు. ఇప్పటి వరకు 35వేల మంది అడ్మిషన్లు పొందినట్టు వెల్లడించారు.

జూలైలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం: పెన్షనర్స్ జేఏసీ

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ): పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి జూలైలో రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని పెన్షనర్స్ జేఏసీ ప్రకటించింది. 18న జేఏసీ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి, అన్ని జిల్లాల్లో పర్యటించి ఉద్యమానికి సమాయత్తం చేస్తామని వెల్లడించింది.

జూడాల సమస్యలు పరిష్కరించాలని వినతి

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ): జూనియర్ డాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం జూడాల ప్రతినిధుల బృందం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు వినతి పత్రం అందజేసింది. హెల్త్ సెక్రటరీ, డీఎంఈ, టీ జూడా ప్రతినిధులతో శనివారం సమావేశం ఏర్పాటు చేసుకుని ఆయా అంశాలపై చర్చిద్దామని మంత్రి హామీ ఇచ్చినట్టు ప్రతినిధులు తెలిపారు.

రేపటి నుంచి ఇగ్నో టర్మ్ ఎండ్ ఎగ్జామ్స్

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ): ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) జూన్- 2025 టర్మ్ ఎండ్ ఎగ్జామ్స్‌ను ఈ నెల 12 నుంచి జులై 19 వరకు నిర్వహించనున్నట్టు ఇగ్నో హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ రమేష్ తెలిపారు. డిగ్రీ, పీజీ, డిప్లొమా, పీజీ డిప్లొమా, సర్టిఫికెట్ ప్రోగ్రామ్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహిస్తామన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఇగ్నో వెబ్‌సైట్ www.ignou.ac.inను సంప్రదించి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు ఇగ్నో వెబ్‌సైట్ www.ignou.ac.inతో పాటు 94924 51812/040-23117550 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

జూలై 9న దేశవ్యాప్త సమ్మె: కార్మిక సంఘాల జేఏసీ

హైదరాబాద్, జూన్ 10 (నమస్తేతెలంగాణ) : కేంద్రప్రభుత్వం రూపొందించిన 4 నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమలో ప్రైవేటీకరణ ఆపుతూ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జూలై 9న నిర్వహించతలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐక్య కార్మిక సంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు, అసోసియేషన్ల ప్రతినిధులు విలేకరుల సమావేశం నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, టీయూసీఐ, ఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ, ఏఐయూటీయూసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నాయబ్ తహసీల్దార్‌కే అన్యాయం

- ధాన్యం ఉండగానే సెంటర్ క్లోజ్
- కొనుగోళ్లు కాని 800 క్వింటాళ్ల ధాన్యం
- అటువైపు కన్నెత్తిచూడని అధికారులు
- జగిత్యాల జిల్లా రామకిష్టాపూర్‌లో కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నిర్వాకం
- మిల్లర్ల వద్దకు వెళ్లాలని ఉచిత సలహాలు
- మంత్రుల మాటలు నీటిమూటలు

నాయబ్ తహసీల్దార్ అయిన ఆయన ఎందరో రైతుల సమస్యలు తీర్చారు. తన వద్దకు నిత్యం వచ్చే రైతుల సమస్యలను ఓపికగా వింటూ వారికి సాంత్వన చేకూర్చుతూ సంతృప్తి పొందుతుంటారు. కొన్ని సందర్భాల్లో రైతుల భూసమస్యలను తీర్చేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్కడికక్కడే సమస్యలను కొలిక్కి తెచ్చారు. స్వయాన రైతు అయిన ఆ అధికారికే అన్యాయం జరిగింది. తన పొలంలో పండిన ధాన్యం అమ్ముకోవడానికి పడరాని పాట్లు పడాల్సి వచ్చింది. అయినా తీరని వ్యథగానే ఆయన బాధ మిగిలింది.

రామకిష్టాపూర్‌లో ధాన్యం కుప్పలను చూపుతున్న నాయబ్ తహసీల్దార్, రైతు హరీశ్‌రావు

కరీంనగర్, జూన్ 10 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/మల్యాల: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన హరీశ్‌రావు ప్రస్తుతం వెల్గటూర్ మండలంలో నాయబ్ తహసీల్దార్‌గా పనిచేస్తున్నారు. వీరిది వ్యవసాయ కుటుంబం. విధి నిర్వహణ తదుపరి హరీశ్‌రావు వ్యవసాయ పనులు చేస్తారు. కొడిమ్యాల, కొండాపూర్ గ్రామ రెవెన్యూ శివార్లలో ఉన్న 20 ఎకరాల వ్యవసాయ భూముల్లో వరి సాగుచేశారు. మేలో అకాల వర్షాలు పడటం, పొలంలో వర్షపు నీరు చేరడం వల్ల కొంత ఆలస్యంగా కోత కోశారు. ఆ మేరకు దశలవారీగా ధాన్యాన్ని కొడిమ్యాల మండలంలోని రామకిష్టాపూర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రానికి గత నెల 20, 23, 25, 27 తేదీల్లో చేర్చారు. 20న మొదటిసారి వచ్చినప్పుడు వీరి ధాన్యంతోపాటు కొనుగోలు కేంద్రంలో మరో 46 మంది రైతులకు చెందిన ధాన్యం ఉన్నది. వాటిని మాత్రమే తూకం వేసి కొనుగోలుదారులు హరీశ్‌రావుకు చెందిన ధాన్యం కుప్పలను మాత్రం అలానే వదిలేస్తూ వచ్చారు. తమ ధాన్యం ఎందుకు కొనడం లేదని కొనుగోలు కేంద్రంలో అడిగితే.. మీరే నేరుగా రైస్‌మిల్లర్ల వద్దకు వెళ్లి మాట్లాడుకోవాలని, వాళ్లు తీసుకోవడానికి ముందుకొస్తే తాము తూకం వేయిస్తామని చెప్పారు. సదరు రైతు మిల్లర్ల వద్దకు వెళ్లి తన ధాన్యం తూకం వేయాలని విజ్ఞప్తి చేయగా.. మీరెందుకొచ్చారు? మాతో మీకు సంబంధమేంటి? కొనుగోలు కేంద్ర నిర్వాహకులకే చెప్పుకోవాలని చెప్పి పంపించారు. నేటికీ ఆ రైతు కుటుంబానికి చెందిన ఒక్క బస్తా కొనలేదు. సుమారు 800 క్వింటాళ్లు ధాన్యం అలాగే కొనుగోలు కేంద్రంలో ఉన్నది. తీరా చూస్తే ఈ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉండగానే సెంటర్ క్లోజ్ చేసినట్టు అధికారులు ప్రకటించడం ఇటు ప్రభుత్వం, అటు అధికారుల నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నది. దీంతో 'అకాల వర్షాలు పడ్డాయి. రైతులకు నష్టం జరగకుండా చూస్తాం. రంగుమారినా, మొలకెత్తిన వడ్లను కూడా పూర్తిస్థాయిలో కొనుగోలు చేసే వరకు కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయి' అంటూ మంత్రులు పదే పదే చెప్పిన మాటలు నీటిమూటలయ్యాయి.

ఈ ధాన్యం ఏంచేయాలి?

ఇప్పుడీ ధాన్యాన్ని ఏమిచేయంటారో అధికారులు, ప్రభుత్వం చెప్పాలి. అరుగాలం పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చాను. అకాల వర్షం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొంత దెబ్బతిన్నది. మొలకెత్తిన, రంగుమారిన ధాన్యం కొంటామని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజనూ కొన్న తర్వాతే సెంటర్ క్లోజ్ చేస్తామని మంత్రులు, అధికారులు చెప్పిన మాటలు విని కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చాం. ఇప్పుడు చూస్తే మా ధాన్యం కొనుకుండానే క్లోజ్ చేశారు. నాలాంటి ఒక హోదా ఉన్న అధికారికి ఇలా జరుగుతుందంటే కొనుగోలు కేంద్రాల్లో ఏం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా ఏదో ఒక స్పష్టత ఇవ్వాలని అధికారులను, ప్రభుత్వాన్ని వేడుకుంటున్న.

- హరీశ్‌రావు, రైతు (నాయబ్ తహసీల్దార్)

ఎస్సీ గురుకుల సెక్రటరీపై చర్యలు తీసుకోండి

ప్రభుత్వాన్ని ఆదేశించిన జాతీయ బాలల హక్కుల సంఘం

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ): ఎస్సీ గురుకులాల్లో విద్యార్థులతో టాయిలెట్లు కడిగించడం, పారిశుధ్య పనులు చేయించడం తప్పేమీ కాదని మాట్లాడిన సొసైటీ సెక్రటరీ అలుగు వర్షిణిపై సత్వరం చర్యలు తీసుకోవాలని జాతీయ బాలల హక్కుల కమిషన్, రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. విద్యార్థులను తక్కువ చేసి మాట్లాడిన ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణిపై జాతీయ బాలల హక్కుల కమిషన్‌లో న్యాయవాది కారుపోతుల రేవంత్ ఫిర్యాదు చేశారు. దీనిపై బాలల హక్కుల కమిషన్ తాజాగా స్పందించింది. సెక్రటరీ వర్షిణి, ఎస్సీ గురుకుల అడిషనల్ సెక్రటరీ, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

విద్యుత్తు ఉద్యోగులకు కోటి బీమా

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. మంగళవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)తో రాష్ట్ర విద్యుత్తు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో ఈ ఒప్పందం కుదిరింది. ఎస్‌బీఐ కార్పొరేట్ సాలరీ ప్యాకేజీ ద్వారా కోటి రూపాయల బీమాను ఉద్యోగులకు వర్తింపజేస్తారు. విద్యుత్తు సంస్థల్లోని 51,868 మందికి ఈ బీమా అందుతుంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఈ ప్రమాద బీమా రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచే కార్యక్రమంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్, ఎస్‌బీఐ జీఎం రవికుమార్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

రూ. కోటి ప్రమాద బీమాపై హర్షం

హైదరాబాద్, జూన్ 10 (నమస్తే తెలంగాణ) : విద్యుత్తు ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమాపై తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ హర్షం వ్యక్తంచేసింది. ఎస్‌బీఐతో ఒప్పందం కుదుర్చుకోవడాన్ని స్వాగతించింది. డిప్యూటీ సీఎం భట్టిని జేఏసీ చైర్మన్ జీ సాయిబాబు, కన్వీనర్ పీ రత్నాకర్‌రావు, నేతలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

'రాష్ట్రావతరణ' పాఠం రద్దు!

మొదటిపేజీ తరువాయి...

చూస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోనే ఇదంతా జరగడం గమనార్హం.

అసలేం జరిగిందంటే?

రాష్ట్రావతరణ సందర్భంగా 2014 జూన్ 2న 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో సంపాదకీయం ప్రచురితమైంది. దీనిని పదో తరగతి తెలుగు పుస్తకంలో (మొదటి భాష) 'లక్ష్యసిద్ధి' పేరుతో 8వ పాఠంగా చేర్చారు. రాష్ట్రావతరణ సందర్భంగా తెలంగాణ ఉద్యమ మహాప్రస్థానంలోని మైలురాళ్లను మనకు పరిచయ చేసే వ్యాసమది. భవిష్యత్తు తరాలైన మన బిడ్డలకు ఉద్యమ చరిత్రను పరిచయం చేయడంలో భాగంగా నిపుణుల కమిటీ ఈ వ్యాసాన్ని పాఠ్యాంశంగా చేర్చింది. 2014 నుంచి 2024 వరకు దాదాపు పదేండ్ల పాటు ఈ పాఠాన్ని విద్యార్థులు చదివారు కూడా. 1969 నుంచి 2024 వరకు సాగిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని పత్రికలు ఎత్తిపట్టాయి. స్వరాష్ట్రం సఫలమై తెలంగాణ సకల జనుల స్వప్నం సాకారమైన వేళ, 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించిన సందర్భంగా పత్రికలన్నీ పతాకశీర్షికలతో వార్తలను ప్రచురించి, ప్రత్యేక సంపాదకీయాలు రాశాయి. ఇదే పాఠంలో ఈనాడు, ఆంధ్రజ్యోతి, సాక్షి, విశాలాంధ్ర, ప్రజాశక్తి పత్రికల్లో వచ్చిన ఎడిటోరియల్ వ్యాసాలను కూడా చదవాలని విద్యార్థులకు సూచించారు. కానీ ఏం తప్పనిపించిందో విద్యాశాఖ అధికారులు ఈ ఒక్క పాఠానికి కత్తెరపెట్టారు.

కుట్రపూరితంగా..

పదో తరగతి తెలుగు పుస్తకంలో నిరుటి వరకు మొత్తం 12 పాఠ్యాంశాలున్నాయి. 2025 -26 విద్యాసంవత్సరంలో ముద్రించిన పుస్తకాల్లో వాటిని 11 కుదించారు. పనిగట్టుకుని ఒకే ఒక్క పాఠాన్ని తొలగించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తొలగించిన పాఠం స్థానంలో మరో దానిని కూడా చేర్చలేదు. నిజానికి సిలబస్‌ను మార్చాలంటే ప్రభుత్వం తొలుత జీవో విడుదల చేయాల్సి ఉంటుంది. నిపుణుల కమిటీ వేసి అందరితో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి. కానీ, ఇలా గుట్టుచప్పుడు కాకుండా పాఠం తొలగించడంపై ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పుస్తకంలో మార్పులు చేసినట్టు తమకు సమాచారం లేదని, పుస్తకాలు తెరిచి చూశాకే తెలిసిందని చెప్తున్నారు.

కేసీఆర్ పేరున్నదనే అక్కసు

తొలగించిన పాఠంలో ఓ చోట కేసీఆర్ పేరును ప్రస్తావించారు. 'కేసీఆర్ మొదటిరోజే ప్రకటించినట్టు పరిపాలన రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టడం కూడా అవసరమే' అని పాఠంలో ఉటంకించారు. పాఠంలో కేసీఆర్ పేరున్నదనే అక్కసుతోనే పాఠాన్ని తొలగించినట్టు తెలిసింది. పాఠాన్ని తొలగించినట్టు జూన్ 2 ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా మార్చేస్తారా? అని తెలంగాణవాదులు ప్రశ్నిస్తున్నారు. రేవంత్ తీరును తీవ్రంగా తప్పుబడుతున్నారు.

నిరుడు కూడా అంతే

విద్యార్థులకు నిరుడు అందజేసిన పాఠ్యపుస్తకాల్లో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, కడియం శ్రీహరి పేర్లు ఉండటాన్ని రేవంత్ సర్కారు జీర్ణించుకోలేకపోయింది. దీంతో ఈ ఫొటోలున్న పేజీలు చించివేయాలని ఆదేశాలిచ్చింది. కొన్ని చోట్ల పుస్తకాల్లోని పేజీలను చింపివేశారు కూడా. అయితే అదే పేజీ వెనకాలే జాతీయ గీతం, జనగణమన ఉండటంతో ఆ తర్వాత ఆ ఆదేశాలను వెనక్కి తీసుకున్నది. ఆ తర్వాత మళ్లీ నిర్ణయం మార్చుకుని స్టిక్కర్లతో ఆ ఫొటోలను మూసివేయాలని ఆదేశించింది. ఇలా ఆగమాగం ఆదేశాలిచ్చి అభాసుపాలైంది. భాషా సాంస్కృతిక శాఖ ముద్రించిన 'తారీఖుల్లో తెలంగాణ' పుస్తకంలో కేసీఆర్ ఫోటో ఉన్న కారణంగా ఆయా పేజీలను చింపివేసి హైదరాబాద్ బుక్ ఫెయిర్‌లో విక్రయించారు.

ఇది కూడా తప్పేనా?

రేవంత్ సర్కారు తొలగించిన పాఠంలో అభ్యంతరకర విషయాలేవీ లేవు. వ్యక్తిపూజ, రాజకీయ అంశాలను ఎక్కడా ప్రస్తావించలేదు. కేవలం పోరాట జ్ఞాపకాలు, గమ్యాన్ని ముద్దాడిన క్షణాలను భవిష్యత్తు తరాలకు తెలిపే ప్రయత్నం మాత్రమే ఉన్నది. భవిష్యత్తు తెలంగాణ ఎట్లా ఉండాలో నిర్దేశించింది. సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పింది. తెలంగాణ భాష, సంస్కృతులకు మళ్లీ ప్రాణం పోయాలని, ఉత్కృష్టమైన తెలంగాణ జీవన విధానాన్ని పునరుద్ధరించుకోవాలని పిలుపునిచ్చింది. ఇది కూడా సర్కారు పెద్దలకు, అధికారులకు తప్పుగా అనిపించడం గమనార్హం. పదో తరగతి తెలుగు పుస్తకంలో పాఠం కత్తిరింపు అంశంపై ఆరా తీసేందుకు ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ జీ రమేశ్‌ను 'నమస్తే తెలంగాణ' ఫోన్‌లో సంప్రదించగా ఆయన స్పందించలేదు.

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00, 2.30, 6.00, 9.30

SVC శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్నూల్ ఘట్ 11.15,2.30,6.15,9.30
SVC శివశక్తి 70 ఎంఎంఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.30,9.30
SVC శ్రీసాయిరాం 70 ఎంఎంఎ/సి - మల్కాజ్‌గిరి 6.00,9.00PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.20,7.30,10.50 తమిళ్: 10.15,1.50,4.25,7.50,10.35
CCPL - మల్కాజ్‌గిరి 9.30,12.40.4.10,7.40,11.10 తమిళ్: 7.30,11.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.25, 12.40, 4.20, 7.35, 11.15
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 9.30,12.40.4.10,7.40, 11.10 తమిళ్: 7.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,4.45,10.55 తమిళ్: 1.35,7.50
మంత్రామాల్ - అత్తాపూర్ 9.30,12.40,11.00 తమిళ్: 7.40 హిందీ: 4.05
PVR ఇనోర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10, 12.45, 4.10, 7.35,11.00
సుధ - శాలిబండ 9.30,12.40.11.10 తమిళ్: 7.50, హిందీ: 7.40
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 9.20, 12.45, 4.10, 7.35, 11.00 తమిళ్: 10.45,4.50,7.50,10.40
టివిఎన్ఆర్ - కొంపల్లి 9.00,12.10,4.00,7.30,10.40 తమిళ్: 9.40,12.45,4.15,7.45,11.15
PVR గరేలియా - పంజాగుట్ట 9.10,12.35, 4.00, 5.00, 7.25,10.50
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00,2.00,3.50,7.20,10.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 9.45, 11.15,1.10,3.40,7.15,10.40
జి.ఎస్.ఎమ్ - మలేనాగూడ 9.40,1.05,4.20,7.2010.50 తమిళ్: 10.30,7.10
PVR పివిఆర్ - మూసారంబాగ్ 9.45,11.10,1.10,4.25, 7.20,10.45
ఎం.పి.మాల్ - కాచిగూడ 9.20,12.50, 4.10,7.10, 10.40, హిందీ: 10.10,10.20
PVR ప్రెస్టిజ్ ప్రైమ్ - గచ్చిబౌలి 9.40,4.10,7.35 తమిళ్: 1.00,11.00
సత్వ నెక్స్ట్ మాల్ - కవాడిగూడ 10.00,1.35,4.30,7.20,10.50 హిందీ: 11.00, 10.20
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.10, 2.35,4.05, 7.30, 10.55
అశోక ఎ/సి - వైజంక్షన్ 9.00,12.30, 4.00,7.30,11.00 తమిళ్: 10.40,10.30
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.05,1.15,4.00,7.25,10.50
ఎఎంఆర్ - మౌలాలి 12.45,4.00,7.15,10.30 తమిళ్: 9.00, 12.15,3.30,6.45,10.00
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,1.40,4.10,7.35,11.00
లులు మాల్ - కూకట్‌పల్లి 9.30,12.35,4.05,11.05 తమిళ్: 7.35

ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.20,12.40,4.30,7.10,10.25 తమిళ్: 10.15,3.55,10.35
ఎఎంబి - గచ్చిబౌలి 9.45, 12.50, 4.15,7.20, 10.35 తమిళ్: 9.35,1.00,4.05,7.30,10.50
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 9.40, 1.00, 4.20, 7.40, 11.00
మీరజ్ సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.40,1.00,4.20,7.40,11.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 9.40, 1.00, 4.20, 7.40, 11.00
ప్రైమాల్ - సనత్‌నగర్ 9.00,12.15,3.30,6.45, 10.00 తమిళ్: 1.15
ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,9.30,12.45,4.00,7.15, 10.30,11.00 తమిళ్: 12.15
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.20,1.25,4.25,7.30,10.30
పివిఆర్ స్క్వేర్ - ఉప్పల్ 10.00,1.15,4.20,7.30,10.40
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.25, 1.35, 4.35, 7.30, 10.35

బిపిఆర్ - కూకట్‌పల్లి 10.00, 1.15, 4.30, 7.45, 11.00
ఏషియన్ రాధిక - కాప్రా 1.15,7.35,10.45 తమిళ్: 10.00, 4.25
పివిఎస్ఎస్ ఎ/సి - కొంపల్లి 10.10,1.20,4.25,7.30,10.45
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.15, 2.15, 6.30, 9.30
శివగంగ - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.20
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.15,7.30,10.45 తమిళ్: 9.30, 12.45, 4.00, 7.15,10.30
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15, 2.00, 6.00, 9.15
టివోలి - సికింద్రాబాద్ 10.00,1.10,4.20,7.35,10.50
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.00, 2.30, 4.30, 7.00,10.30
పివిఆర్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.00,1.10,4.20,7.30,10.40
జెపి ఎ/సి - చందానగర్ 10.00,1.10,4.20,7.30,10.40
ఏషియన్ సూపర్-బాలాపూర్ (Fully Renovated, Latest Equipment) 11.15AM, 2.30, 6.15, 9.30PM

ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
ఏషియన్ జ్యోతి 70 ఎంఎం ఎ/సి- ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి- బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
వివిఎల్ఎస్ శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఖైరతాబాద్ 11.15,2.45,6.15,9.45
సాయిరంగ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
బిఆర్ హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి -కాటేదాన్ 11.30,2.15,6.30,9.30
భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
సాయి పూజ 70 ఎంఎం ఎ